నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**కలికేశ్ సింగ్**
నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గా కలికేశ్ సింగ్ నియమితుల య్యారు. దీనికి జరిగిన ఎన్నికల్లో వీకే ధాల్‌పై కలికేశ్ 36-21 తేడాతో విజయం సాధించాడు.
**వినోద్ బచ్చన్:** యూకే పార్లమెంట్ ఇచ్చే గ్లోబల్ ప్రెస్టీజ్ అవార్డును బాలీవుడ్ నిర్మాత వినోద్ బచ్చన్‌కు ఇచ్చారు. చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.

nipuna
Every Wednesday Free Supplement
2 అక్టోబర్ 2024
పేజీలు 8

# ఎంఎస్ఎంఈల్లో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎంత?

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ



**1. 2022-23లో ప్రస్తుత ధరల వద్ద అత్యధిక, అత్యల్ప తలసరి ఆదాయం గల రాష్ట్రాలు ఏవి?**
1) గోవా, బీహార్
2) సిక్కిం, బీహార్
3) గోవా, ఉత్తరప్రదేశ్
4) సిక్కిం, ఉత్తరప్రదేశ్

**2. 2023-24లో విదేశీ వర్తకంలో సరైనవి గుర్తించండి?**
ఎ. దృశ్య ఖాతాలో 238.3 బిలియన్ డాలర్ల లోటు ఉంది
బి. అదృశ్య ఖాతాలో 218.8 బిలియన్ డాలర్ల నికర మిగులు ఉంది
సి. ప్రస్తుత ఖాతాలో 23.3 బిలియన్ డాలర్ల లోటు ఉంది
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) అన్నీ సరైనవే

**3. ప్రపంచంలో పర్చేజింగ్ పవర్ పారిటీ ప్రకారం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల తొలి మూడు దేశాలను గుర్తించండి?**
1) చైనా, అమెరికా, భారతదేశం
2) అమెరికా, చైనా, భారతదేశం
3) చైనా, భారతదేశం, అమెరికా
4) అమెరికా, చైనా, జపాన్

**4. భారత ఆర్థిక సర్వే 2023-24లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. స్థిర ధరల వద్ద వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి- 1.4 శాతం
బి. స్థిర ధరల వద్ద పారిశ్రామిక రంగం వృద్ధి- 9.5 శాతం
సి. స్థిర ధరల వద్ద సేవా రంగం వృద్ధి- 7.6 శాతం
డి. స్థిర ధరల వద్ద జీడీపీ వృద్ధి- 8.2 శాతం
1) ఎ, డి 2) బి, సి, డి
3) ఎ, సి 4) అన్నీ సరైనవే

**5. భారత్‌లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జాతీయాదాయం అత్యధికంగా, అత్యల్ప వృద్ధి రేటు నమోదైన సంవత్సరాలను వరుసగా గుర్తించండి?**
1) 2021-22, 1979-80
2) 1988-89, 2020-21
3) 2021-22, 2020-21
4) 2023-24, 2020-21

**6. 2023-24లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో అత్యధికంగా ఎగుమతి చేసుకున్న తొలి మూడు ఉత్పత్తులను గుర్తించండి?**
1) బియ్యం, మత్స్య ఉత్పత్తులు, పంచదార
2) బియ్యం, మత్స్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు
3) బియ్యం, పంచదార, సుగంధ ద్రవ్యాలు
4) బియ్యం, పంచదార, మత్స్య ఉత్పత్తులు

**7. 2023-24లో మొత్తం పప్పుధాన్యాల ఉత్పత్తి అత్యధికంగా ఉన్న తొలి మూడు రాష్ట్రాలను గుర్తించండి?**
1) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్
2) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్
3) మధ్యప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్ర
4) మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్

**8. 2023-24లో పన్నుల రాబడి ద్వారా తొలి మూడు పన్నులను గుర్తించండి?**
1) కార్పొరేట్ పన్ను, జీఎస్‌టీ, ఆదాయ పన్ను
2) కార్పొరేట్ పన్ను, ఆదాయ పన్ను, జీఎస్‌టీ
3) ఆదాయ పన్ను, జీఎస్‌టీ, కార్పొరేట్ పన్ను
4) ఆదాయ పన్ను, కార్పొరేట్ పన్ను, జీఎస్‌టీ

**9. 2023-24లో భారతదేశం అత్యధిక వస్తుసేవల ఎగుమతులు చేస్తున్న తొలి మూడు దేశాలు?**
1) యూఎస్ఏ, యూఏఈ, నెదర్లాండ్స్
2) యూఎస్ఏ, యూఏఈ, చైనా
3) యూఎస్ఏ, యూఏఈ, సింగపూర్
4) యూఎస్ఏ, నెదర్లాండ్స్, సింగపూర్

**10. 2023-24లో భారతదేశానికి అత్యధిక వస్తుసేవల దిగుమతులు చేసిన తొలి మూడు దేశాలను గుర్తించండి?**
1) చైనా, యూఎస్ఏ, యూఏఈ
2) చైనా, యూఏఈ, యూఎస్ఏ
3) చైనా, యూఏఈ, రష్యా
4) చైనా, రష్యా, యూఏఈ

**11. ప్రపంచ ఆహార భద్రతా సూచీ-2022లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. దీన్ని విడుదల చేసింది- ది ఎకనామిస్ట్ (బ్రిటిష్ వీక్లీ)
బి. దీన్ని మొదటగా 2012లో విడుదల చేశారు
సి. 2022 నివేదికలో 113 దేశాలకు సంబంధించిన ర్యాంకులను ప్రకటించారు
డి. 2022 నివేదికలో భారత్ 68వ స్థానంలో ఉంది
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) అన్నీ సరైనవే

**12. ప్రపంచ ఆహార భద్రతా సూచీ-2022లో తొలి మూడు స్థానాల్లో ఉన్న దేశాలను గుర్తించండి?**
1) ఫిన్లాండ్, ఐర్లాండ్, నార్వే
2) నార్వే, ఫిన్లాండ్, ఐర్లాండ్
3) నార్వే, ఐర్లాండ్, ఫిన్లాండ్
4) నార్వే, ఐర్లాండ్, ఫ్రాన్స్

**13. 2024, ఆగస్టు 1 నాటికి ఈ-నామ్‌ను అమలు చేస్తున్న మొదటి మూడు రాష్ట్రాలను గుర్తించండి?**
1) తమిళనాడు, యూపీ, గుజరాత్
2) తమిళనాడు, రాజస్థాన్, గుజరాత్
3) రాజస్థాన్, యూపీ, గుజరాత్
4) రాజస్థాన్, తెలంగాణ, గుజరాత్

**14. 2022-23 ఎంఎస్ఎంఈ నివేదిక ప్రకారం అత్యధిక ఎంఎస్ఎంఈ యూనిట్ గల తొలి మూడు రాష్ట్రాలను గుర్తించండి?**
1) యూపీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు
2) పశ్చిమ బెంగాల్, యూపీ, తమిళనాడు
3) మహారాష్ట్ర, యూపీ, పశ్చిమ బెంగాల్
4) మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, యూపీ

**15. 2022-23లో భారతదేశం నుంచి అత్యధికంగా సాఫ్ట్‌వేర్ సేవలను ఎగుమతి పొందుతున్న తొలి మూడు దేశాలను గుర్తించండి?**
1) యూఎస్ఏ, సింగపూర్, నెదర్లాండ్స్
2) యూఎస్ఏ, యూకే, సింగపూర్
3) సింగపూర్, యూకే, నెదర్లాండ్స్
4) సింగపూర్, యూఎస్ఏ, నెదర్లాండ్స్

**16. ఇండియా టూరిజం స్టాటిస్టిక్స్-2022 ప్రకారం దేశంలో విదేశీ పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించే తొలి మూడు రాష్ట్రాలను గుర్తించండి?**
1) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్
2) యూపీ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
3) తమిళనాడు, యూపీ, ఆంధ్రప్రదేశ్
4) తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర

**17. సుస్థిరాభివృద్ధి సూచిక-2024లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ నివేదికలో 167 దేశాలకు ర్యాంకులను కేటాయించారు
బి. ఈ నివేదికలో అత్యున్నత ప్రగతి సాధించిన దేశాలు వరుసగా ఫిన్లాండ్, స్వీడన్, డెన్మార్క్
సి. ఈ నివేదికలో చివరి స్థానాలు సాధించిన దేశాలు వరుసగా దక్షిణ సూడాన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాద్
డి. భారత్ 109వ స్థానంలో ఉంది
1) అన్నీ సరైనవే 2) బి, సి, డి
3) బి, డి 4) ఎ, సి

**18. నీతి ఆయోగ్ ఇటీవల విడుదల చేసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2023-24 నివేదికలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ నివేదికలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రాలు ఉత్తరాఖండ్, కేరళ
బి. చివరి స్థానంలో ఉన్న రాష్ట్రం బీహార్
సి. తెలంగాణ రాష్ట్రం 11వ స్థానంలో ఉంది
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) పైవన్నీ సరైనవే

**19. నీతి ఆయోగ్ ఇటీవల విడుదల చేసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు- 2023-24 నివేదికలో అగ్ర స్థానంలో, చివరి స్థానంలో ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలను గుర్తించండి?**
1) చండీగఢ్, లఢఖ్
2) చండీగఢ్, పుదుచ్చేరి
3) అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి
4) చండీగఢ్, లక్షదీప్

**20. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన ఎంఎస్ఎంఈ నివేదికలో సరైనవి గుర్తించండి?**
ఎ. జాతీయ నమూనా సర్వే ప్రకారం రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఖ్య 26,05,000
బి. ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌లో నమోదైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఖ్య 8,93,790
సి. టీజీ ఐపాస్ ద్వారా నమోదైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఖ్య 22,206
1) ఎ 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి

**21. ఇటీవల విడుదల చేసిన ఎంఎస్ఎంఈ నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల సంఖ్య, వాటా ఎక్కువ ఉన్న తొలి మూడు జిల్లాలు ఏవి?**
1) హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి
2) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి
3) మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి
4) హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి

**22. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన ఎంఎస్ఎంఈ నివేదిక ప్రకారం అత్యధికంగా ఉపాధి లభిస్తున్న తొలి పరిశ్రమలు ఏవి?**
1) సేవా రంగం, తయారీ రంగం, ఇంజినీరింగ్, క్యాపిటల్ గూడ్స్
2) సేవా రంగం, తయారీ రంగం, టెక్స్‌టైల్ పరిశ్రమ
3) సేవా రంగం, తయారీ రంగం, ఖనిజాధారిత పరిశ్రమలు
4) తయారీ రంగం, సేవా రంగం, ఖనిజాధారిత పరిశ్రమలు

**23. రాష్ట్ర ఎంఎస్ఎంఈల యాజమాన్యంలో ఉన్న సామాజిక వర్గాల వారీ భాగస్వామ్యాన్ని అవరోహణ క్రమంలో అమర్చండి?**
1) ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, జనరల్
2) ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ, జనరల్
3) జనరల్, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ
4) జనరల్, ఓబీసీ, ఎస్టీ, ఎస్సీ

**24. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల్లో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎంత?**
1) 58,644 2) 59,644
3) 57,644 4) 53,644

**25. రాష్ట్రంలో 2020-23లో మూతపడిన ఎంఎస్ఎంఈల యూనిట్స్ సంఖ్య ఎంత?**
1) 1626 2) 231
3) 539 4) 107

**26. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. టీజీ ఐపాస్ ద్వారా 2014 నుంచి 2023 వరకు ఏటా 11 నుంచి 15 శాతం ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందాయి
బి. 2018 నుంచి 2023 వరకు టీజీ ఐపాస్ ద్వారా ఎంఎస్ఎంఈలో సగటు పెట్టుబడి 115 శాతానికి పెరిగింది
సి. జాతీయ నమూనా సర్వే ప్రకారం ఎంఎస్ఎంఈలో 65.7 శాతం గుర్తింపు పొందాల్సి ఉన్నవి
1) ఎ, బి 2) బి
3) ఎ, బి, సి 4) బి, సి

**27. ఏ కమిటీ సిఫారసుల మేరకు మోనోపాలి, రిస్ట్రిక్టివ్ ట్రేడ్ ప్రాక్టీస్ యాక్ట్‌ను ప్రవేశ పెట్టారు?**
1) దత్ కమిటీ 2) హజారీ కమిటీ
3) మీర్ సేత్ కమిటీ
4) ఎస్పీ గుప్తా కమిటీ

**28. ఎంఎస్ఎంఈల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. రాష్ట్ర జీఎస్‌డీపీకి ఎంఎస్ఎంఈల సహకారంలో 10 శాతం పెరుగుదల
బి. టీజీ ఐపాస్‌లో నమోదైన ఎంఎస్ఎంఈల సంఖ్య ఏటీ 15 శాతం వృద్ధి పెరిగింది
సి. ప్రభుత్వం నిర్మించాలని యోచిస్తున్న ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వ్ చేస్తారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ

**29. 2022-23 సంవత్సరం సాఫ్ట్‌వేర్ సేవలను అత్యధికంగా ఎగుమతి చేస్తున్న తొలి మూడు దేశీయ కంపెనీలను గుర్తించండి?**
1) టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర
2) టీసీఎస్, టెక్ మహీంద్ర, ఇన్ఫోసిస్
3) ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్ర
4) ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, టీసీఎస్

**30. కింది వాక్యాల్లో నికర జాతీయోత్పత్తి (ఎన్ఎన్‌పీ)కి సంబంధించి ఏది(వి) సరైనది(వి)?**
ఎ. ఇది విదేశాల నుంచి వచ్చే నికర కారకాల ఆదాయాన్ని కలిగి ఉంటుంది
బి. తరుగుదల దాని కొలత నుంచి తీసివేయబడుతుంది
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఏదీకాదు

**31. ఆర్థిక శాస్త్రంలో తరుగుదల ఉద్దేశం ....?**
1) గతంలో పొందిన లాభం చూపించడం
2) పన్ను (ట్యాక్స్) తగ్గించడం
3) నికర లాభాన్ని లెక్కించడం
4) పైవేవీకావు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-4, | 3-1, | 4-4, |
| 5-3, | 6-2, | 7-1, | 8-3, |
| 9-1, | 10-4, | 11-4, | 12-1, |
| 13-2, | 14-1, | 15-2, | 16-3, |
| 17-1, | 18-4, | 19-1, | 20-3, |
| 21-2, | 22-1, | 23-3, | 24-1, |
| 25-2, | 26-3, | 27-1, | 28-4. |
| 29-1, | 30-3, | 31-3. | |

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

